
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.4, కనిష్ఠం 23.1




నిజామాబాద్
జిల్లా వార్తలు

ఆదివారం 3 నవంబరు 2024



» ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపని పట్టభద్రులు
» ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఇప్పటివరకు 2లక్షల లోపే నమోదు
» ఓటరుగా నమోదు చేయించేందుకు పోటీ చేస్తున్న వ్యక్తుల ప్రయత్నాలు
» బలమైన అభ్యర్థులను పోటీలో దించేందుకు ప్రధాన పార్టీల నేతల ప్రయత్నాలు

ఓటు నమోదుకు గ్రాడ్యుయేట్ల అనాసక్తి!



నిజామాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదుకు గ్రాడ్యుయేట్లు ముందుకు రావడం లేదు. రాజకీయ పార్టీల నేతలతోపాటు పోటీకి సిద్ధమవుతున్న వారు అవగాహన కల్పిస్తున్నా ఎక్కువ మంది నమోదు చేసుకోవడం లేదు. పోటీలో ఉన్నవారు తమకు దగ్గరగా ఉన్న సంఘాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్న వివరాలను ఇచ్చేందుకు కూడా గ్రాడ్యుయేట్‌లు ముందుకు రావడం లేదు. ఈ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఓటరు నమోదుకు ఈనెల 6 వరకే గడువు ఉన్నా ఆశించిన విధంగా మాత్రం నమోదు కావడంలేదు. ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీల నేతలు అభ్యర్థుల కోసం వెతుకుతున్నారు. ఆర్థిక, అంగబలం, రాజకీయ పలుకుబడి ఉన్న వారిని నిలబెట్టేందుకు సిద్ధమవుతున్నారు. గడువు దగ్గర పడుతుండటంతో ఎక్కువగా ఓటర్లను నమోదు చేసేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు.


29న ముగియనున్న పదవీకాలం

ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవీకాలం మార్చి 29న ముగియనుంది. ఈ పదవీకాలం పూర్తయ్యేలోపే కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ ఎమ్మెల్సీ కోసం ఎన్నికను నిర్వహించనుంది. దాంట్లో భాగంగానే గత నెల రోజుల నుంచి ఈ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఓటరు నమోదు చేసేందుకు గ్రాడ్యుయేట్లకు అవకాశం ఇచ్చింది. నాలుగు ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా మండలాల పరిధిలో నమోదు చేసుకునే విధంగా ఏర్పాట్లను చేసింది. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. రాజకీయ పార్టీల లెక్కల ప్రకారం ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్‌లు సుమారు 10లక్షల వరకు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల కోసం 2021లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో 271 మండలాలు ఈ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. ఈ మండలాల నుంచి గ్రాడ్యుయేట్‌లు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు 2 లక్షల లోపే ఉన్నారు. ఎమ్మెల్సీలో పోటీ చేస్తామని భావిస్తున్న అభ్యర్థులు, నాయకులు ప్రత్యేక క్యాంప్‌లను, బృందాలను ఏర్పాటు చేసి ఓటరు నమోదుకు ప్రయత్నాలు చేస్తున్న ఎవరూ ముందుకు రావడంలేదు. పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఆయా జిల్లాల పరిధిలో అవగాహన కల్పించిన పట్టభద్రులు మాత్రం ఈ ఎన్నికలపై ఆసక్తి చూపడం లేదు. రాజకీయ పార్టీలతో పాటు పలు సంఘాల నేతలు సమావేశాలు నిర్వహించి ప్రయత్నాలు చేస్తున్నా ఓటరుగా నమోదు చేసుకోవడం లేదు. ఈ దఫా జరిగే ఎన్నికలు పోటీ ఎక్కువగా ఉంటుందని భావిస్తుండగా కనీసం 5లక్షల మంది వరకు ఓటరుగా నమోదు అవుతారని అన్ని పార్టీల నేతలు, వివిధ సంఘాల నాయకులు భావించిన అధికారుల లెక్కల ప్రకారం రెండు లక్షలను ఇప్పటివరకు దాటలేదు. మరో నాలుగు రోజులు సమయం ఉన్నా ఎక్కువ మొత్తంలో నమోదయ్యే అవకాశం తక్కువగానే ఉంటుందని నేతలు భావిస్తున్నారు. ఎన్నికల కమీషన్ గడువు పెంచితే మరికొంత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఉన్న గడువులోగానే మరింత అవగాహన కల్పించడంతో పాటు ఎక్కువ మందిని చేర్పించేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల నేతలు ముందస్తుగానే సిద్ధమవుతున్నారు. ఈ దఫా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఆర్థిక, అంగబలం ఉన్నవారిని బరిలో దించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో పోటీ చేసిన వారికంటే కొత్తవారిని దింపడంతో పాటు గట్టి పోటీ ఇచ్చే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్సీ కూడా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో దానిని నిలుపుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో కాంగ్రెస్ నేతలతో పాటు సగం మంది పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నందున బలమైన నేతను ఈ దఫా పోటీకి దింపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలను నిర్వహించడంతో పాటు ముందస్తుగా సిద్ధమవుతున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండటం వల్ల కలిసి వస్తుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ దఫా బలమైన నేతను పోటీలో దించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ముఖ్యమైన నేతల నుంచి సమాచారాన్ని తీసుకోవడంతో పాటు పోటీలో ఉండే అభ్యర్థిని ఎంపిక చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు జిల్లాల పరిధిలో ఈ ఎన్నిక కోసం ముందస్తుగా పార్టీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి వివరాలను సేకరిస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున కూడా నేతలను పోటీలో దించేందుకు సిద్ధంమవుతున్నారు. గతంలో రెండు దఫాలు ఆ పార్టీకి చెందిన అభ్యర్థులే ఎమ్మెల్సీగా ఉండటం వల్ల ఈ దఫా ఎలాగైనా గట్టి అభ్యర్థిని పోటీలో దించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. నాలుగు జిల్లాల పరిధిలో పరిచయాలు ఉన్న అభ్యర్థిని పోటీలోకి దించనున్నారు. ప్రధాన పార్టీలతోపాటు వివిధ సంఘాల్లో పనిచేస్తున్న నేతలు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లను

మిగతా 8 పేజీలో..



వీసీలో మాట్లాడుతున్న మంత్రి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

- కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష

నిజామాబాద్‌అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాల్లో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమని, ఎటువంటి ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్లు ఖర్చుచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తుచేశారు. సన్నరకం ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిందని జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీక్లీనర్లు, క్యాలీపర్స్ ఇతర సామగ్రిని వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చుకోవాలన్నారు. దొడ్డురకం ధాన్యం, సన్నరకం ధాన్యంతో కలపకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. సన్నరకం కొనుగోలు కేంద్రాలకు దొడ్డురకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపుల కోసం బ్యాంకు గ్యారం టీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. రైస్‌మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించనిపక్షంలో జిల్లాలో కొనుగోలుచేసిన ధాన్యం భద్రపరిచేందు కు అవసరమైన మేర గోదాంలను ముందస్తుగానే గుర్తించాలని ప్రతీ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేసి గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుకు 48గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 90మిల్లులు అండర్ టేకింగ్ ఇచ్చాయని కలెక్టర్ తెలుపగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

వర్సిటీల గౌరవాన్ని పెంచాలి

- వైస్ చాన్సలర్లకు దిశానిర్దేశం చేసిన సీఎం
- నమ్మకం పెంచేలా పని చేయాలని రేవంత్‌రెడ్డి సూచన



7

సొంతింటి కోసం ఎదురుచూపులు

- ఆర్మూర్, పెర్కిట్, మామిడిపల్లి, అంకాపూర్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు
- 160 ఇళ్లల్లో పూర్తికానున్న 136 ఇళ్లు
- ఆశగా ఎదురుచూస్తున్న పేదలు



7

ఆలయాల్లో ప్రారంభమైన కార్తీక దీపోత్సవం

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): శివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాస దీపోత్సవం సోమవారం ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆకాశ దీపాన్ని వెలిగించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని ఆరంభించారు. నెలరోజుల పాటు ఆలయాల్లో జరిగే కార్తీక పూజలలో భక్తులు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయాల్లో ఉదయం దామోదర పూజ, నిర్వహించి సాయంత్రం కార్తీక దీపాలను వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తుంది. జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలైన భీంగల్ లక్ష్మీనర్సింహస్వామి, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయం, జెండాబాలాజీ మందిర్, శంభులింగేశ్వర ఆలయం, నర్సింగ్‌పల్లి వెంకటేశ్వర ఆలయం, ఉత్తరతిరుపతి క్షేత్రం, ఆర్మూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం, తదితర ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాన్ని ప్రారంభించారు.

నీలకంఠేశ్వర ఆలయంలో ఆకాశ దీపోత్సవం

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా ఆకాశ దీపోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ అర్చకులు మకరంద్ శఖాయ్, సుహాస్ శఖాయ్‌లు వేదమంత్రాలు పఠించగా దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ విజయరామారావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నీలేష్, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరాం రవీందర్ గుప్త, సిబ్బంది ఉన్నారు.



ఆకాశ దీపం

పూజలు చేస్తున్న అర్చకులు

జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు ఏర్పాట్లు!



- 6 నుంచి సర్వే చేపట్టనున్న అధికారులు
- 56 అంశాల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ
- ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన వివరాలను నమోదు చేయనున్న సిబ్బంది
- 2011 లెక్కల ప్రకారం జిల్లాలో 15లక్షల 77వేల 108 మంది జనాభా
- జిల్లాలో 3,69,031 హౌజ్ హోల్డ్స్ వివరాలను సేకరించనున్న ఎన్యూమరేటర్లు
- సర్వే విధుల్లో 3వేలకు పైగా సిబ్బంది

నిజామాబాద్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వేకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో ఇళ్లను గుర్తించడంతోపాటు పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా వివరాలను సేకరించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో గ్రామాలు, వార్డుల వారిగా విభజిస్తూ ఎన్యూమరేటర్లకు ఇండ్లను కేటాయించడంతో పాటు నిర్ణీత అంశాల ఆధారంగా వివరాలను సేకరించేందుకు ముందస్తుగా ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఒక్కొక్క కుటుంబానికి సంబంధించి 56 అంశాల్లో వివరాలను సేకరించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులతోపాటు అధికారులను ఇంచార్జీలుగా నియమించి నిర్ణీత షెడ్యూల్‌కు అనుగుణంగా సర్వేను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉద్యోగులకు మండలాల వారిగా శిక్షణను అందిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికను సర్వేను పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

6 నుంచి ఇంటింటి సర్వే..

జిల్లాలో ఈనెల 6నుంచి ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీలు, నిజామాబాద్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్, మున్సిపాలిటీల పరిధిలో ఈ సర్వే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇస్తూనే ముందస్తు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈనెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ సర్వే ప్రారంభం కానుండటంతో జిల్లాలో అన్ని గ్రామాల పరిధిలో ఒకేసారి సర్వే చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 6 నుంచి నెలాఖరులోపు సర్వేను పూర్తి చేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈదఫా చేపడుతున్న సర్వేను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయడంతో పాటు వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసేవిధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఒక్కోక్క కుటుంబానికి సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలతో పాటు ఇతర వివరాలను సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొత్తం 56 అంశాలను ఒక్కోక్క కుటుంబం నుంచి వివరాలను సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ యజమాని వివరాలను తీసుకోవడంతోపాటు వృత్తికి సంబంధించిన వివరాలను సేకరిస్తారు. కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు.. ఏయే సభ్యులు ఏంపనులు చేస్తున్నారో వివరాలు తీసుకుంటారు. విద్యార్థులైతే ఏ విద్య చదువుతున్నారు.. ఏ కులానికి చెందిన వారు ప్రభుత్వం నుంచి రిజర్వేషన్‌ను పొందారా.. ఏ కోర్సుల్లో చేరారు.. ఒకవేళ ఉద్యోగాలు చేస్తుంటే వాటి వివరాలను తీసుకుంటారు..



ప్రభుత్వ ఉద్యోగం అయితే ఆ వివరాలను ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటే ఆ వివరాలను కూడా సేకరిస్తారు. కుటుంబ సభ్యుల్లో ఎంతమంది రిజర్వేషన్‌ను ఉపయోగించుకున్నారు, ఎన్ని పథకాలను ఇప్పటివరకు లబ్ధిపొందారు, ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో వివరాలను తీసుకోవడంతో పాటు ఆ కుటుంబానికి సంబంధించిన రుణాల వివరాలను కూడా తీసుకుంటారు. ఆ కుటుంబానికి సంబంధించిన వారు ఏవైనా రాజకీయ పదవులలో ఉంటే వాటి వివరాలను నమోదు చేస్తారు. గతంలో రాజకీయ పదవుల్లో ఉన్న ఆ వివరాలను సేకరిస్తారు. ఒకవేళ ఆ పదవులు కూడా రిజర్వేషన్ ద్వారా పొందితే వాటి వివరాలను తీసుకుంటారు. ఆ కుటుంబానికి సంబంధించిన ఆస్తుల వివరాలను కూడా సేకరిస్తారు. ఆ కుటుంబ యజమానికి ఎంత భూమి ఉంది, ఎన్ని ఇళ్లు ఉన్నాయి. అవి పక్కా ఇళ్లా.. గుడిసెలా.. వాటి వివరాలను తీసుకుంటారు. ఒకవేళ కిరాయికి ఉంటే ఆ వివరాలను సేకరిస్తారు. వ్యవసాయ భూమి ఉంటే ఎన్ని ఎకరాలు ఉందో వివరాలను సేకరిస్తారు. ఆ భూములకు సంబంధించి పొలమా లేదా చలకా వివరాలను కూడా తీసుకుంటారు. వాటిని నమోదు చేస్తారు. కుటుంబానికి సంబంధించి ఉపయోగించే వాహన వివరాలను కూడా తీసుకుంటారు. ద్విచక్ర వాహనం ఉంటే వాటి వివరాలు, కారు లేదా ఇతర పెద్ద వాహనాలు ఉంటే వాటి వివరాలను కూడా నమోదు చేస్తారు. ట్రాక్టర్, లారీ వంటి వాహనాలు ఉంటే ఆ వివరాలను కూడా సర్వేలో భాగంగా సేకరిస్తారు. కుటుంబానికి సంబంధించిన వారు విదేశాల్లో ఉద్యోగాలు చేసిన లేదా చదువు నిమిత్తం వెళ్లిన ఆ వివరాలను కూడా నమోదు చేసుకుంటారు. రుణం తీసుకొని వెళ్లారా.. లేదా స్కాలర్‌షిప్ మీద వెళ్లారా.. వంటి అంశాలను తీసుకుంటారు. కుటుంబంలో ఎంతమంది ఇన్‌కమ్ టాక్స్ పేచేస్తున్నారో, రిటర్న్ దాఖలు చేస్తున్నారో ఆ వివరాలను కూడా నమోదు చేసుకుంటారు. ఒక కుటుంబంలో ఉన్న వారి మొత్తం వివరాలను ఈ సర్వేలో భాగంగా సేకరించనున్నారు.

అధికారుల కసరత్తు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ఈఇంటింటి కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనాభా లెక్కలు 2011 ప్రకారం జిల్లాలో 15లక్షల 77వేల 108 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 7లక్షల 71వేల 449 మంది ఉండగా, స్త్రీలు 8లక్షల 5వేల 659 మంది ఉన్నారు. అధికారుల

మిగతా 8 పేజీలో..



బాధ్యతలు స్వీకరిస్తున్న గడుగు గంగాధర్

కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన గడుగు

నిజామాబాద్ అర్బన్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ మెంబర్‌గా నియమితులైన గడుగు గంగాధర్ శనివారం హైదరాబాద్‌లో కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రచైర్మన్ కోదండరెడ్డితో కలిసి ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సమావేశంలో పాల్గొన్నారు. ఇతర సభ్యులతో పాటు అధికారులు, చైర్మన్ పలు అంశాలపై అధికారులతో సమీక్షించారు. రైతు కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను పలువురు అభినందించారు.

నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

సుభాష్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల అక్షర మిల్క్ ప్రొడెక్ట్, కరీంనగర్ డైరీ మిల్క్ సెంటర్‌లను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్‌సేఫ్టీ అధికారి బి.వాసురాం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అధికారులు వస్తువుల నాణ్యతను పరిశీలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దూద్‌పేడా, తినుబండరాల శాంపిళ్లను ల్యాబ్‌కు తీసుకువెళ్లి పరిశీలిస్తామని తెలిపారు. లైసెన్సు లేకుండా దుకాణాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. వ్యాపారస్తులు ప్రతీఒక్కరు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు కలిగి ఉండాలని లేనిచో చట్టప్రకారం ఆరు నెలల జైలు శిక్ష లేదా 5లక్షల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. వినియోగదారులు తాము తీసుకున్న వస్తువు నాణ్యతపై ఏమైనా సందేహాలు ఉంటే ఫుడ్ సేఫ్టీ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ దృశ్యం

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని సాలూర తహసీల్దార్ శశిభూషణ్ అన్నారు. శనివారం సాలూర తహసీల్దార్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య సంరక్షణ కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఖర్చులు చేసుకున్నప్పటికీ సైతం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ రూపంలో తిరిగి డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్నారవి, సాలూర గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లె జనార్ధన్, బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, సాలంపాడ్ వెంకటేశ్వర్ రెడ్డి, సాలూర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేజీ.గంగారాం, సొక్కం రవి, హున్స కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు. అలాగే బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవిదాస్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టప్పా సాయిలు, నర్సయ్య, జమీల్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయం తనిఖీ



ఎస్పీ సింధు శర్మకు స్వాగతం పలుకుతున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్

ఎల్లారెడ్డి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని శనివారం జిల్లా ఎస్పీ సింధు శర్మ వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌కేసులు లేకుండా చూడాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ సూచించారు. అనంతరం కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణాన్ని పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయికి దేహశుద్ధి

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): బాలికను వేధిస్తున్న ఆకతాయిని శనివారం బాధిత కుటుంబ సభ్యులు ఆకతాయికి దేహశుద్ధి చేశారు. ఓ పాఠశాలకు చెందిన విద్యార్థినిని ప్రతి రోజు గగన్ అనే యువకుడు వెంబడిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుండగా బాలిక కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో శనివారం ఆకతాయి కుర్రాడిని కుటుంబ సభ్యులు పట్టుకుని గంజ్ కమాన్ వద్ద దేహ శుద్ధి చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆకతాయిని అదుపులోకి తీసుకున్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా ఐదు అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బోధన్ తహసీల్దార్ విఠల్, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. మంజీర సరిహద్దు ప్రాంతాల నుండి అర్ధరాత్రి పూట, తెల్లవారుజామున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే పకడ్బంది సమాచారం మేరకు పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ఐదు అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలి

కోటగిరి,నవంబరు2(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నే సాబ్ కోరారు. కోటగిరి గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు నన్నే సాబ్ హజరై మాట్లాడారు. కార్మికులు వ్యక్తిగత అవసరాల రెండు రోజులు విధులకు రాకపోతే వేతనంలో కోతలు పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానం రద్దు చేయడంతో ఉద్యోగ భద్రత కల్పించి నెలకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్‌లతో ఈ నెల 6వ తేదిన జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఈనిరాహార దీక్షను కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఆనంద్, పోశెట్టి, సాయిలు, బ్రహ్మం, లక్ష్మి, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కోటగిరి,నవంబరు2(ఆంధ్రజ్యోతి):పోతంగల్ మండల కేంద్రంలో పీఎస్‌ఆర్, కేబీఆర్ వాలీబాల్ పోటీలు శనివారం ప్రారంభించారు. ఈ పోటీలను మాజీ జడ్పీటీసీ హెగ్డోలి శంకర్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే పోటీలకు 25టీమ్‌లు హజరయ్యాయి. పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.11,111, ద్వితీయ రూ.5555 అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మాజీ ఎంపీపీ పవన్, నాయకులు శాంతేశ్వర్ పటేల్, గంధపు రాజు, గంధపు దత్తు తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌పై పేకాట..

రూ.93730లు స్వాధీనం ● బెట్టింగ్ ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పర్గ గ్రామంలో బెట్టింగ్‌పై పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 8సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బెట్టింగ్ ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 8సెల్‌ఫోన్‌లతో పాటు 93,730రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. యువత బెట్టింగ్‌లపై పేకాట ఆడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

యంచ జీపీని తనిఖీ చేసిన ఇన్‌చార్జి డీపీవో

నవీపేట,నవంబరు2(ఆంధ్రజ్యోతి):మండలంలోని యంచ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.గ్రామంలోని పలు వార్డులలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తాగునీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధారాణి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి):బోధన్ మండలంలోని సంగం గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాతవర్ని గ్రామం నుంచి ట్రాక్టర్‌పై కూలీ పనుల నిమిత్తం పలువురు కూలీలు భవానీపేట్ వస్తున్నారన్నారు. సంగం గ్రామం వద్ద టిఫిన్ చేస్తానని పాతవర్నికి చెందిన కాశీరాం(45)అనే వ్యక్తి నడుస్తున్న ట్రాక్టర్ ట్రాలీకి మధ్యలో ఉన్న రాడ్‌పై నిల్చున్నాడు. ట్రాక్టర్ నడిచే క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడ్డ కాశీరాం ట్రాక్టర్ వెనుక చక్రాల కిందకు వచ్చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.



హైదరాబాద్ రోడ్డు బోర్గాం

అంబేద్కర్‌చౌరస్తాలో కమ్మేసిన మంచు

కమ్ముకున్న పొగ మంచు

నవీపేటలో శనివారం ఉదయం కమ్ముకున్న పొగమంచు

నగరాన్ని కమ్మేసిన పొగమంచు...

నగరాన్ని పొగమంచు కమ్మేసింది. శనివారం ఉదయం 5.30ల నుండి 8గంటల వరకు పొగమంచు నగరాన్ని కమ్మేసింది. నగరంలోని ప్రధాన రోడ్లతో పాటు శివారు ప్రాంతమంతా పొగ మంచుతో నిండిపోయింది. కొన్ని చోట్ల ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కూడా కనబడ లేదు. శివారు ప్రాంతాల్లో, అపార్ట్‌మెంట్‌లు, ఇండ్లను మంచు కమ్మేసింది. చలి కాలం ప్రారంభం కావడంతో చలి తీవ్రత లేకున్నా పొగమంచు రావడం కనబడింది.

● కమ్ముకున్న దట్టమైన పొగమంచు

నవీపేట,నవంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. తెల్లవారుజాము నుండి ఉదయం 8గంటల వరకు ఈ పొగమంచు కమ్ముకుంది. దీంతో ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు పొగమంచు తగ్గే వరకు రోడ్డు పక్కన వాహనాలను నిలిపి ఉంచుకోగా మరికొన్ని వాహనాలను లైట్లు వేసి నెమ్మదిగా వాహనాలను ముందుకు నడిపించారు. పొగమంచును స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, పెర్కిట్, కొటార్మూర్‌లలో శనివారం వేకువ జామున కమ్మేసింది. దీంతో రోడ్లపై రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొదటి సారిగా మంచు కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తమ వాహనాలను కొద్దిసేపు నిలిపివేశాయి.

రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హున్స సహకార సంఘం అధ్యక్షులు బచ్చల్‌వార్ రవి అన్నారు. శనివారం సాలూర మండలంలోని హున్స గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి తమ ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2320, బీ గ్రేడ్ రకం ధాన్యానికి 2300రూపాయలు చెల్లిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు విక్రయించేందుకు వచ్చేటప్పుడు జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలు తమవెంట తీసుకురావాలన్నారు. వ్యవసాయ విస్తీరణ అధికారి జారీ చేసిన రైతు ధృవీకరణ పత్రం పట్టాపాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తప్పకుండా తీసుకురావాలన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ శాఖ అధికారి సంతోష్, ఉపాధ్యక్షులు కులకర్ణి వినోద్ రావు, బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, సొసైటీ డైరెక్టర్‌లు సంజీవ్ పటేల్, శివకుమార్, మాధవరావు, రాములు, సంగారాం, భూమన్న, షైసయ్య, సహకార సంఘం కార్యదర్శి హన్మంత్ రావు, హున్సమందర్నా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

● రైతులు వరిధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

మోర్తాడ్: రైతులు పండించిన వరిధాన్యాన్ని దళారులకు అమ్మిమోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రామన్నపేట్ సొసైటీచైర్మన్ జాగిరపు మోహన్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని సుంకెట్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాలుకు ఏగ్రేడ్ వరిధాన్యానికి రూ.2320, బిగ్రేడ్ వరిధాన్యానికి రూ.2300 మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ గడ్డం చిరంజీవి, కార్యదర్శి రణవీర్, డైరెక్టర్ శంకర్‌గౌడ్, రవి, రైతులు పాల్గొన్నారు.



సుంకెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మోహన్‌రెడ్డి

● కొత్తపల్లి విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోటగిరి: కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొత్తపల్లి, దేవునిగుట్ట, సుద్దులం, సుద్దులం తండా,లింగాపూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి బోనస్ ధరతో గిట్టుబాటు ధరను పొందాలని సహకార సిబ్బంది సూచించారు.కార్యక్రమంలో గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

● ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మానటరింగ్ అధికారి సత్యనారాయణ రావు, మయూరిలు సందర్శించారు. కేంద్రాల్లో త్వరగా కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. వారి వెంట సీఈవో నారాయణ రెడ్డి, చైర్మన్ రామకృష్ణ, రైతులు, మురళి, జావిద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రారంభమైన మన్మథ స్వామి పాదయాత్ర

బోధన్‌రూరల్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన పురాణే మఠం నుండి శ్రీక్షేత్ర కపిల్‌ధార్ మన్మథ స్వామి 15వ మహా పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పురాణే మఠంలో పూజలు నిర్వహించి శివాలయం వరకు వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మన్మథ స్వామి పాదయాత్రను ప్రారంభించారు. శ్రీ క్షేత్ర కపిల్ ధార్ పుణ్యక్షేత్ర మన్మథ స్వామి దివ్య జిత్త స్మారక దర్శనం కోసం బోధన్‌లోని వీరశైవ జంగమ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సుంకిని సిద్దేశ్వర మహరాజ్, మల్లికార్జునప్ప, సంతోష్ మహరాజ్ సౌజన్యంతో పురాణే మఠం నిర్వాహకులు పురాణే అజయ్‌కుమార్ నేతృత్వంలో మహ పాదయాత్ర ప్రారంభించారు. కార్తీక మాసం ప్రారంభమై పౌర్ణమి నాటికి మహరాష్ట్రలోని బీడ్ జిల్లాలో గల మంజార్ సోంబాలో గల వీరశైవ గురు మన్మథ స్వామి దివ్య స్మారకాన్ని దర్శించే వరకు 15రోజుల పాటు భక్తులు భజనలు, కీర్తనలతో కొలాటలతో పాదయాత్రగా ముందుకు సాగుతారన్నారు. అందులో భాగంగా శనివారం బోధన్ నుండి ప్రారంభమైన యాత్ర నాగన్‌పల్లి, సాలూర, ఖాజాపూర్, హున్స, కొల్లూర్ మీదుగా సుంకినికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ జంగమ లింగాయత్ ప్రముఖులు వెంకటేశ్వర దేశాయ్, శ్యామ్‌రావు, శివకుమార్ అప్ప, నర్సింగ్ అప్ప, పొడయ్య, రాజేందర్, గంగాధరప్ప, విఠలప్ప, లక్ష్మణ్ పటేల్, యాదవరావు పటేల్, నాగభూషణం, పురాణే దిలీఫ్ కుమార్, మహిళ భక్తులు కమలాబాయి, ప్రభావతి, చంద్రకళ, గోదావరి, గంగాసాగర్, జయశ్రీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



శివాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర

చింతలూర్‌లో ఆదర్శ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అధికారులు

● చింతలూర్ సన్నరకం వరి పంటను పరిశీలించిన అధికారులు

జక్రాన్‌పల్లి,, నవంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలూర్ గ్రామానికి చెందిన ఆదర్శ రైతు చిన్నికృష్ణుడు (నాగుల చిన్న గంగా రాం) వ్యవసాయ క్షేత్రాన్ని శనివారం వ్యసాయ శాస్త్రవేత్తలు, అధికా రులు సందర్శించారు. ఆదర్శ రైతు చిన్నికృష్ణుడు సాగు చేస్తున్న చింత లూర్ సన్నరకం వరి పంటను అధికారులు పరిశీలించారు. ప్రకృతి వ్య వసాయం ద్వారా పండించిన వరి రకాలను చూసి అధికారులు రైతు చిన్ని కృష్ణుడిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ పథక సంచాల కులు జె.కెన్నాత్ ప్రవీన్, ఆత్మ డీపీడీ దైవాగోరి, మండల వ్యవసా యాధికారి దేవిక, డి.భారత్‌కుమార్, ఆత్మ డీపీఎం అమరేష్, కొలిప్యాక్ సింగిల్‌విండో చైర్మన్, ఆత్మకమిటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, శిక్షణ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మహంతం రైల్వేగేటు మూసివేత



మహంతం రైల్వే గేటు వద్ద పట్టాలకు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

నవీపేట,నవంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతం రైల్వే గేటును శనివారం మధ్యాహ్నం నుంచి రైల్వే అధికారులు మూసివేశారు. నవీపేట, జానకంపేట స్టేషన్‌ల మధ్యనున్న 189నెంబర్ గల రైల్వేగేటు వద్ద పట్టాల మరమ్మత్తుల కోసం శనివారం మధ్యాహ్నం నుంచి ఈ నెల 5వరకు మహంతం రైల్వేగేటును మూసి ఉంచడం జరుగుతుందని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎస్.దిగంబర్ తెలిపారు. మహంతం రైల్వేగేటు మూసివేతతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ గమ్యాలకు చేరుకుంటున్నారు.

డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపుపై ఎల్లారెడ్డిలో గిరిజన బాలికల కృతజ్ఞతలు

ఎల్లారెడ్డి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థుల కాస్మోటిక్ డైట్ ఛార్జీల పెంపుపై ఎల్లారెడ్డి గిరిజన గురుకుల బాలి కల పాఠశాల ఆవరణలో శనివారం ప్లకార్డులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమ స్యలను గుర్తించి డైట్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

భూచక్రాలు పేలడంతో యువకుడికి గాయాలు

ఆర్మూర్ టౌన్, నవంబరు2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హున్నాబాద్ గల్లీలో దీపావళి సందర్భంగా వెలిగించిన పూలకుండిలు, భూచక్రలు పేలడంతో దినేష్ చంద్ర అనే యువకుడికి చేతికి గాయాలయ్యాయి. వ్యాపారస్తులు నాసి రకమైన టపాకాయలు అమ్మడంతో పలు చోట్ల పులకుండిలు, భూచక్రాలు పేలడం తో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని స్వేచ్ఛ

దోమకొండ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని స్వేచ్ఛ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత శనివారం తెలిపారు.అక్టోబరు 30న జిల్లా స్థాయి పోటీల్లో స్వేచ్ఛ సత్తాచాటారని, ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. 7 నుంచి 9 వరకు మెడ్చల్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ఆమె పాల్గొంటుందని వారు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం..

దోమకొండ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):దోమకొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికల యందు భౌతిక శాస్త్రం సబ్జెక్ట్ బోధించడానికి జూనియర్ లెక్చరర్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్‌పోస్టులకి ఎంఎస్సీ ఫిజిక్స్ బీఈడీ అర్హత గల వారినుంచి దరఖాస్తులు కోరుతున్నాట్లు ప్రిన్సిపాల్ సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక డెమో ప్రాతిపదికన చెస్తామని మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ 7032641925 నంబర్‌కి సంప్రదించాలన్నారు.

కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం



కాకతీయ కాలువలో లభ్యమైన మృతదేహం

మెండోర, నవంబరు2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కొండూరు చిన్న గంగాధర్(54) మృతదేహం శనివారం ఉదయం లభ్యమైనట్టు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు శుక్రవారం సాయంత్రం మెండోర బస్టాండ్ ప్రాంతంలో కాకతీయ కాలువలో కళ్లు కడుక్కొవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడని కాలువలో నీటి ప్రవాహం నిలిపివేయడంతో శని వారం ఉదయం మృతుడు పడిన అతిసమీపంలో మృతదేహం లభ్యం కావడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఆర్మూర్‌రూరల్, నవంబరు2(ఆంధ్రజ్యోతి): జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లాస్థాయి సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారుల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేసినట్టు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, ప్రధానకార్యదర్శి శ్యామ్ తెలిపారు. ఎంపికైన మహిళలకు మోర్తాడ్ బాలికల పాఠశాలలో పురుషులకు రెంజల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరం నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8వ తేదీ నుంచి హన్మకొండలో జరగనున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల, మహిళల బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని వారు తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి కృష్ణమూర్తి, సంఘ సభ్యులు శ్యామల, సింధుజ, సురేష్, పాఠశాల హెచ్‌ఎం కవిత దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లిలో ఎంపీ అర్వింద్ పరామర్శ



రాజారెడ్డిని పరామర్శిస్తున్న ఎంపీ

జక్రాన్‌పల్లినవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని మునిపల్లి గ్రా మానికి చెందిన మండల బీజేపీ కిసాన్‌మోర్చ అధ్య క్షుడు క్యాతం రాజారెడ్డిని శనివారం సాయంత్రం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ శనివారం పరామర్శించారు. అనంతరం క్యాతం రాజారెడ్డి ఆరోగ్యం గురించి ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగితెలుసుకు న్నారు. ఎంపీ వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి, మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గిరిజనమోర్చ జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, నల్లగుట్ట తండా మాజీ సర్పంచ్ మోహన్‌నాయక్, బీజేపీ నాయకులు కుంట శీను, నరేంధర్, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లు



పంట పొలాల్లో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు

ఆర్మూర్ టౌన్, నవంబరు2(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శివారులో పంట పొలాల్లో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ విద్యుత్ స్తంభాలు వంగిపోయాయి. పంటలు పండించుకుంటున్న రైతులకు ఎప్పుడే ఏ విద్యుత్ స్తంభం పడిపోతుందోనని, ఏవైరు తెగిపోతుందని భయంతో పంట పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెర్కిట్ శివారులోని ఎస్ఎస్-15 ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది. పంట పొలాలు పండించుకోవడానికి విద్యుత్ స్తంభాలు ఉండగా గత కొన్నేళ్లుగా విద్యుత్ వైర్లు కిందికి వేలాడు తుండడంతో వ్యవసాయ పంట పొలాల్లోకి దున్నడానికి వచ్చే ట్రాక్టర్‌లకు విద్యుత్ వైర్లు తగిలేలా ఉన్నాయని,రాత్రి సమయంలో గాని వేకువజామున వెళ్ళి పంటను పండించుకోవాలంటే భయాందోళనకు గురవుతున్నామని, తక్షణమే విద్యుత్ ఉన్నతాధికారులు విద్యుత్ స్తంభాలను సరి చేసి విద్యుత్ వైర్లను బిగించాలని రైతులు కోరుతున్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ఆర్మూర్‌టౌన్, నవంబరు2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీం సుల్తాన నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎద గాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హసాకొత్తూర్‌లో పురుగుల మందు తాగి వ్యక్తి అత్మహత్య

కమ్మర్‌పల్లి, నవంబరు 2: (ఆంధ్రజ్యోతి) మండలంలోని హసాకొత్తూర్ గ్రామానికి చెందిన నేవూరి హన్మాడ్లు (65)అనేవ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. గతకొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి, భార్యమరణంతో ఒంటరివాడైన హన్మాండ్లు జీవితంపై విరక్తి కలిగి గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలోనిపొదల్లో పురుగుల మందు సేవించి అత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శవం కుళ్లిపోయి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గత ముడురోజులక్రితం మరణించి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు మృతుని కుమారుడు నరేందర్ ఫిర్యాదు మేరకు శవ పంచనామా జరిపి పోస్టుమార్టంనిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌రూరల్, నవంబరు2(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండలం మునిపల్లిలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనూష ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలలో తెలుగు, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ సబ్జెక్టులలో బోధించడానికి అర్హులైన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. నెట్,సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కళాశాల ప్రిన్సి పాల్ తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థినిలు ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు మునిపల్లిలోని కళాశాలలో ఒర్జినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూ, డెమోకు హాజరుకావాని కోరారు.



• పెర్కిట్‌లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు

• అంకాపూర్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

సొంతింటి కోసం ఎదురుచూపులు!

- హామీలకే పరిమితమైన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం
- అనేక గ్రామాల్లో నిర్మాణాలకు నోచుకోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు
- ఆర్మూర్‌తోపాటు పెర్కిట్, మామిడిపల్లి, అంకాపూర్ గ్రామల్లో ఇళ్ల నిర్మాణాలు
- త్వరలోనే పూర్తికానున్న 136 ఇళ్ల నిర్మాణాలు
- ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న పేదలు

ఆర్మూర్‌రూరల్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం పేదలకు ఆశలు చూపింది తప్ప ఇవ్వలేదు. దీంతో బడుగు, బలహీనవర్గాల ప్రజల సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. అనేక గ్రామాల్లో డబుల్ బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణాలకు నోచుకోలేదు. ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో సుమారు 2 వేలకు పైగా డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా నందిపేట, మాక్లూర్ మండలాల్లో డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలను ప్రారంభించలేదు.

నాలుగు గ్రామాల్లోనే..

ఆర్మూర్ మండలంలోని నాలుగు గ్రామాల్లోనే రెండు పడక గదుల నిర్మాణాలను ప్రారంభించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి, అంకాపూర్ గ్రామాలలో డబుల్ బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఆర్మూర్ పట్టణంలో 160 రెండు పడక గదుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టగా, అందులో 136ఇళ్లు దాదాపు పూర్తి కావొచ్చింది. కొంత మేరకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. మామిడిపల్లిలో వంద ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించగా ఇక్కడ కూడా పనులు పూర్తి అయి, రోడ్లు, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, ఇతర మౌలిక వసతులు పూర్తి చేయాల్సి ఉంది. అంకాపూర్ గ్రామంలో 165ఇళ్లు నిర్మించాలని సంకల్పించి పనులు ప్రారంభించగా 112ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. పెర్కిట్‌లో వంద ఇళ్ల నిర్మాణం ప్రారంభించగా నిర్మాణాలు పూర్తయ్యి చిన్నపాటి పనులు పూర్తి చేయాల్సి ఉంది.

అర్హులైన వారికే ఇళ్ల మంజూరు

ఆర్మూర్ పట్టణంతో పాటు అంకాపూర్, పెర్కిట్, మామిడిపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన వారికే అందజేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను ఇటీవల పరిశీలించిన ఎమ్మెల్యే రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకే ఇళ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ఇళ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డబుల్‌బెడ్‌రూం నిజమైన లబ్ధిదారులకే అందుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.

దరఖాస్తు చేసుకున్న వారి ఎదురుచూపులు

ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. వారికి సొంతింటి కల ఎప్పుడు నెరవేరుతుందోనని ఆశతో ఉన్నారు. ఏడాదిన్నర క్రితం డబుల్‌బెడ్‌రూంల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, నాయకులు సూచించడంతో గ్రామాలలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో డబుల్ బెడ్‌రూంలకు దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలలోనే పనులు ప్రారంభించినప్పటికీ సొంతింటి కల నేరవేరుతుందన్న ఆశతో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది. ఎన్నికల మెనిఫెస్టోలో అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఇళ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కొత్త ప్రభుత్వంలోనైనా తమ సొంతింటి కల సాకరానికి మోక్షం లభిస్తుందని లబ్ధిదారులు ఆశాభావంతో ఉన్నారు.



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి (ఫైల్)

వర్సిటీల గౌరవాన్ని పెంచాలి

• వీసీలకు దిశానిర్దేశం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



ముఖ్యమంత్రితో సమావేశమైన వీసీలు, పాల్గొన్న టీయూ వీసీ

డిచ్‌పల్లి,నవంబరు2 (ఆంధ్రజ్యోతి): గత కొంతకాలంగా వర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, వర్సిటీల్లో వ్యవస్థను దెబ్బతినకుండా వర్సిటీల గౌరవం కాపాడాలని సీఎం రేవంత్‌రెడ్డి వీసీలకు శనివారం జరిగిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు. శనివారం సీఎంతో భేటీ అయిన వీసీలు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణరెడ్డి, సీఎం సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం వర్సిటీలకు నమ్మకం కలిగేల పనిచేయాలని వర్సిటీల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యాయనం చేయాలని వర్సిటీల ప్రస్తుత పరిస్థితులపై న సమగ్ర అధ్యాయనం అవసరమని, అవసరమైతే కన్సల్టెన్సీ ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేయలన్నారు. వీసీలకు ఎవరి ప్రభావంతో పోస్టులు ఇవ్వలేదని, మెరిట్ సామాజిక సమీకరణ ఆధారంగా వీసీలను ఎంపిక చేసినట్లు సీఎం తెలిపారు. బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావలన్నారు. తప్పు జరిగితే ఆశ్చర్యకమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని, మంచిగా పనిచేయాలని ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. వర్సిటీలను 100 శాతం ప్రక్షళణ చేయాలని గతంలో వర్సిటీల వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. వర్సిటీల్లో డ్రగ్స్ గంజాయి నిర్మూలించలన్నారు. విద్యార్థులను గమనించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణ వర్సిటీల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ఇందుకు ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం, సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిలు వివరించారని వీసీ యాదగిరి రావు తెలిపారు.

ప్రతీ ఇంట ఇంకుడు గుంత తప్పనిసరి

• భూగర్భజల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్‌బాబు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపసంచాలకులు శ్రీనివాస్‌బాబు

జక్రాన్‌పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఇంట ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని, వర్షపు నీటిని వడిసిపట్టి ఇంకింపజేయాలని భూగర్భజల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్‌బాబు అన్నారు. శనివారం జక్రాన్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో విజన్ సంస్థ సహకారంతో భూగర్భజల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీనివాస్‌బాబు మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. వివిధ పద్ధతుల ద్వారా భూగర్భజలాలు పెరగాలని, నీటి జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విజన్ సంస్థ డైరెక్టర్ కైలాస్ మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకొని భూగర్భజలాలు పెంచేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు భూగర్భజల పరిరక్షణపై వ్యాసరచన పోటీలు, వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు.

మిగిలింది మూడు రోజులే..

- ఈనెల 6 వరకే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల నమోదు
- నత్తనడకన ఎన్‌రోల్‌మెంట్
- ఆసక్తి చూపని గ్రాడ్యుయేట్లు
- పెరగనున్న ఉపాధ్యాయ ఓట్లు
- హోరాహోరీగా ఆశావహుల ప్రచారం

ఎల్లారెడ్డి, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): ఆరేళ్ల కోసారి జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల్లో ఓటేసే అవకాశం పొందాలంటే మరో మూడు రోజులే మిగిలింది. ఓటరుగా నమోదుకు వచ్చేనెల 6 వరకే గడువుంది. గడిచిన సెప్టెంబరు 30 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ మొదలైంది. ఫారం-18 ద్వారా పట్టభద్రులు, ఫారం-19 ద్వారా ఉపాధ్యాయులు తమ వివరాలను సమర్పించి ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాల్సి ఉంది. అయితే అధికారుల వైపు నుంచి ఓటరు నమోదు ప్రక్రియ గురించి మొక్కుబడిగానే అవగాహన కార్యక్రమాలు ఉంటున్నాయి. ఓటునమోదుపై ఆయావర్గాల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నాలు జరగడం లేదనే విమర్శలు నెలకొన్నాయి.

2019 మార్చి నెలలో నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్- మెదక్ శాసన మండలి ఎన్నికలు జరిగాయి. అప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డి విజయం సాధించగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూర రఘోత్తంరెడ్డి గెలుపొందాడు. వచ్చే మార్చి 29వ తేదితో వీరి పదవీ కాలం ముగియనుంది. అప్పటి లోగా ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసి మళ్లీ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. నవంబరు 6 వరకు నమోదు ముగుస్తుండగా డిసెంబర్ నెలలో తుది జాబితా ప్రకటిస్తారు. ఆ తర్వాత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

• ఆసక్తి చూపించని పట్టుభద్రులు

ఓటు నమోదు ప్రక్రియపై పట్టభద్రులు ఆసక్తి చూపించడం లేదనే చర్చ జరుగుతోంది. ఆరేళ్ళ క్రితం కూడా నాలుగు ఉమ్మడి జిల్లాలు కలిపి కేవలం 1,96,321 మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే ఓటు హక్కు పొందారు. ఒక్క ఏడాదిలో డిగ్రీ, బీటెక్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే వారి సంఖ్య నాలుగు జిల్లాల్లో లక్షల్లో ఉంటుంది. గత ఎన్నికల నాటికి 10 లక్షల మందికి తక్కువ కాకుండా పట్టభద్రులు ఉన్నాఓటర్ల సంఖ్య కనీసం రెండు లక్షల కూడా దాటకపోవడం గమనార్హం. ఆరేళ్ళ తరువాత జరుగుతున్న ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు కూడా ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి నిరాసక్తత కనబరుస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు, రెవెన్యూ కార్యాలయాల్లోనూ కౌంటర్లు ఏర్పాటు చేశారు.

• ప్లీజ్ ఫారం నింపండి అంటూ..



ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రేసులో 10 మంది దాకా ఆశా వహులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ల ఓట్లతోనే వీరి గెలుపోటములు ఆధారపడి ఉన్నందున తమ ఆధ్వర్యంలోనే ఓట్లు నమోదైతే తమకు విశ్వాసం ఉంటుందని అనుకుంటున్నారు. అందుకే పట్టభద్రుల్లో చైతన్యం తెచ్చేలా ప్లెక్సీలు కడుతున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్ బుక్‌ల ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరుతున్నారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసి అర్హ త ఉన్న వారి ఫోన్ నెంబర్లు తీసుకుని ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేయా లని అడుగుతున్నారు. నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా కార్యాలయాలు తెరిచి ఫారం-18లను పంపిణీ చేస్తున్నారు. కొందరైతే ఇంకో అడుగు ముందుకేసి పట్టభద్రుల ఇళ్ళకు వెళ్లి ఫారం నింపాలని వేడుకుంటున్నారు. పట్టభద్రుల డిగ్రీ, ఆధార్, ఓటరు ఐడీ జిరాక్స్ పత్రాలు సేకరిస్తూ ఫారంలపై వారి సంతకాలు తీసుకుని ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఆశా వాహులే అప్లయ్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. గడువు సమీపిస్తుండటంతో హడావుడి ఎక్కువైంది.

• పెరగనున్న ఉపాధ్యాయుల ఓట్లు

నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికు సంబంధించి 2019లో సుమారు 21 వేల ఓట్లు ఉన్నాయి. అయితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నా యి. 1-11-2018 నుంచి 31-10-2024 వరకు హైస్కూళ్లు, ఆ పైన ప్రభుత్వ విద్యా సంస్థల్లో మూడేళ్లపై బోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఓటు హక్కుకు అర్హులు. హైస్కూళ్లు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, గురుకులాలు, మోడల్, కస్తూర్బా పాఠశాలలు, ప్రభుత్వ ఇంజనీరింగ్, మెడికల్ ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో పని చేసే అర్హులైన వారందరికీ ఓటుహక్కు పొందే అవకాశం ఉంది. ఇక విద్యాశాఖ నిబంధనల ప్రకారం వేతనాలు పొందే ప్రైవేట్ విద్యా సంస్థల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా అర్హత పొందవచ్చు. గడిచిన ఆరేళ్ల వ్యవధిలో ప్రభుత్వ విద్యా సంస్థలు పెద్దసంఖ్యలో నెలకొల్పబడ్డాయి. ఉపాధ్యాయులు, అధ్యాపకులు రిక్రూట్ అయ్యారు. అందుకే ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య 50 వేల మార్కును చేరుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఏదేమైనప్పటికీ గతం కంటే భిన్నంగా ఓటర్ల నమోదుపై ఆశా వాహులు దృష్టి పెట్టారు. ఎన్నికల నిర్వహణకు మరో ఐదు నెలల సమయం ఉన్న ప్పటికీ ప్రచారంలో వెనక్కు తగ్గడం లేదు. ఫలితంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి.



ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఏర్పాటు చేసిన ప్లెక్సీ

భక్తి

శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో

కార్తీక మాస ప్రత్యేక పూజలు

- ప్రతీ రోజు దీపారాధన
- కార్తీక పౌర్ణమి రోజు పుష్కరిణీలో ప్రత్యేక దీపారాధన కార్యక్రమం



ఆలయంలో కొలువుదీరిన నందీశ్వరుడు

భిక్కనూరు, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి, వేములవాడ దేవాలయాలతో సమానం దక్షిణకాశీగా బాసిల్లుతున్న భిక్కనూరు మండలకేంద్రంలోని శ్రీపార్వతి సిద్ధరామేశ్వర ఆలయం శివకేశవులకు ప్రీతిపాత్రమైనటువంటి కార్తీకమాస ప్రత్యేక పూజలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ కార్తీక మాస ప్రత్యేక పూజల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను, దీపోత్సవాలు నిర్వహించడానికి దేవాదాయ, ధర్మాధాయశాఖ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆయానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ప్రతీరోజు రాత్రి 7 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో దీపారాధనతోపాటుగా కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ పుష్కరిణీలో ప్రత్యేక దీపారాధన కార్యక్రమం, జ్వాల తోరణము, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఆలయ చరిత్ర

తపస్సంపన్నులైన శ్రీ సిద్ధగిరి, రామగిరి అనే యోగి పుంగవులు భిక్షాటన చేస్తూ భిక్షపతిప్రోలు(ప్రసుత్త భిక్కనూరు)కు చేరుకున్నారు. ఈ భిక్కనూరు గ్రామం వీరికి అతివైభవంగా, ఆశ్చర్యకరంగా కన్పించిందని దీంతో వీరిరువురు ఇక్కడ విశ్రాంతి తీసుకున్నారు. సుప్రభాతవేళ ఓ ఆవు యోగి పుంగవులకు కొద్ది దూరంలో పుట్టపై పాలు స్రవించి, పుట్ట చుట్టు ప్రదక్షణలు చేసి పూర్వాభిముఖంగా పరిగెత్తిందని పూరణగాథ. ఇది చూసిన యోగి పుంగవులు ప్రదక్షణలు చేసి అక్కడ మరుసటిరోజు కూడా అక్కడే నిద్రించారు. ఆ రాత్రి పరమశివుడు యోగి పుంగవులకు స్వప్నంలో ప్రత్యక్షమై నేను ఈ పుట్టలో ఉన్నానని, ఇక్కడ ఆలయాన్ని నిర్మించాలని వారికి ఆదేశించాడట. ఆలయ నిర్మాణానికి కావల్సిన ధనాన్ని పోగు చేసేందుకు శివుడు వారికి ఒక తాళ్లపత్ర గ్రంథాన్ని ఇచ్చి అదృశ్యమైనట్లు చెబుతారు. యోగి పుంగవులు ఆలయ నిర్మాణానికి సిద్దమై ఒక చక్రాల బండిని సిద్ధం చేసి దానికి నాగబండి అని నామకరణం చేసి, శివుడు ఇచ్చిన తాళ్లపత్ర గ్రంథాన్ని దానిపై పెట్టి దేశమంతా తిరిగి నిధులు సమకూర్చి ఆలయాన్ని నిర్మించారని చరిత్ర చెబుతోంది. సిద్ధగిరి, రామగిరి ఇరువురు ఈశ్వరుడి ఆలయాన్ని నిర్మించడంతో శ్రీసిద్ధరామేశ్వరాలయంగా పేరు వచ్చినట్లు పూర్వీకులు చెబుతారు.



ఆలయ ఉప ఆలయాలు

శ్రీపార్వతి సిద్ధరామేశ్వర ఆలయంలో మాతాభువనేశ్వరి మాతా, కుమారస్వామి, దత్తాత్రేయ, హనుమాన్, వీరభద్ర, నవగ్రహ ఆలయాలు ఉన్నాయి. ఆలయ సమీపంలో హరహరపుత్ర అయ్యప్ప ఆలయం ఉంది.

మూలబావి ప్రత్యేకత

ఆలయంలోని మూలబావి ఎంతో పవిత్రమైనది. పాతాళగంగతో సమానంగా భావించే ఈ బావిలోని నీటితో దీర్ఘకాలిక వ్యాదులు నయమవడంతోపాటు ఈ నీటితో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ బావిలో నీరు ఎప్పుడు ఉంటాయి. దీంతోపాటుగా ఇటీవల అన్నిహంగులతో మరమత్తులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చిన ఆలయానికి ఎదురుగా ఉన్న కోనేరు అదనపు ఆకర్షణ.

ఆలయానికి ఎలా చేరుకోవాలంటే..

ఆలయానికి 44వ జాతీయరహదారి, రైలు మార్గం ద్వారా చేరుకోవచ్చు. మండలకేంద్రానికి 2కిలోమీటర్ల దూరం ఉన్న ఈ ఆలయం కామారెడ్డి నుండి 25కిలోమీటర్లు, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు భిక్కనూరుకు చేరుకుంటే అక్కడి నుంచి ఇతర వాహనాలు అందుబాటులో ఉంటాయి. భిక్కనూరు రైల్వేస్టేషన్ నుంచి వామానాలు అందుబాటులో ఉంటాయి.

భక్తులకు సౌకర్యాలు

దేవాదాయ, దర్మదాయ ఆధీనంలో ఉన్న ఈ ఆలయంలో భక్తులకు ప్రత్యేక గదులు, టీటీడీ కళ్యాణ మండపం, వాసవి నిత్య అన్నదాన సత్రం ఉన్నాయి.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



ఇందల్వాయి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

డిచ్‌పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. శనివారం ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు ఎల్లారెడ్డిపల్లి, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులను పలకరించి కేంద్రాల్లో ఏమైన ఇబ్బందులు ఉన్నాయ అని ఆరా తీశారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లలో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా ట్యాబ్ లు పొందిన నిర్వహకులు తక్షణమే డివైస్ మ్యాప్ చేసుకోవలన్నారు. గందరగోళంగా తావు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సాజావుగా జరిగేల అవసరమగు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడైన లోటు పాట్లు ఉంటే సరి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆకాల వర్షాలు కురిసే ఆవకాశం ఉన్నందున టర్పాయిన్ లు అందుబాటులో ఉంచుకోవాని రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమగు అన్ని మౌళిక సదుపాయలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేల కృషి చేయాలని సూచించారు. రైతుల ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీల్లో లోడ్ చేసినిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ వెంటవెంటనే జరిగేల చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలకు సరిపడు గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచేల చర్యలు తీసుకోవలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఐడీసీఎంస్ ఛైర్మన్ తారచంద్ నాయక్, డీస్‌వో అరవిందొరెడ్డి, సివిల్ సప్లై డీఎం రమేశ్, ఉన్నారు.

15 వరకు ఎంబీఏ అడ్మిషన్‌కు అవకాశం

నిజామాబాద్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎంబీఏలో చేరడానికి నోటిఫికేషన్ విడుదలైందని ఈనెల 15లోగా అడ్మిషన్‌లు పొందవచ్చని అధ్యయన కేంద్రం రీజినల్ కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలు ఉంటే గిరిరాజ్ కళాశాలలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలన్నారు. డిగ్రీ, పీజీ అడ్మిషన్ల గడువు, ద్వితీయ, తృతీయ సంవత్సరం రినీవల్ గడువును నవంబర్ 15 వరకు పొడగించినట్లు ఆమె తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సకాలంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని ఇతర వివరాలకు 7382929612 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

గ్రాడ్యుయేట్ల నిరాసక్తి!

(ఐదో పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. ముందస్తుగానే పోటీకి సిద్ధమవుతున్నారు. తమబృం దాల ద్వారా ఓటర్లుగా పట్టభద్రులను నమోదు చేయించడంతోపాటు ఆయామండలాల పరిధిలో సమావేశాలను నిర్వహిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నాల ను చేస్తున్నారు. మొత్తంగా పట్టభద్రులు ఓటరు నమోదుకు అనాసక్తి చూపిస్తుండగా పోటీచేసే వారు మాత్రం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎంత మంది ఓటర్లు ఓటు వేయనున్నారో గడువు ముగిసిన తర్వాత తేలే అవకాశం ఉంది.

జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వేకు ఏర్పాట్లు

(ఐదో పేజీ తరువాయి)

లెక్కల ప్రకారం జిల్లాలో హౌజ్ హోల్డ్స్ 3లక్షల 69వేల 031 ఉన్నాయి. వీటితో పాటు ఈ మధ్యనే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు కొత్తగా నిర్మాణమైన ఇండ్లను కూడా సర్వే చేయనున్నారు. వాటి వివరాలను కూడా గడిచిన వారం రోజులుగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్నారు. వాటి వివరాలను కూడా తీసుకొని మొత్తం హౌజ్ హోల్డ్స్ కలిపి సర్వే చేయనున్నారు. సర్వేలో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే ఉద్యోగులకు శిక్షణను ఇస్తున్నారు. ఉపాధ్యాయులు, పలు శాఖల ఉద్యోగులతో పాటు అధికారుల ద్వారా ఈ సర్వేను చేపడుతున్నారు. ఒక్కోక్క ఎన్యూమరేటర్‌కు 150 ఇండ్ల వరకు కేటాయించనున్నారు. ప్రతీరోజు పది ఇండ్ల వరకు సర్వే చేసే విధంగా చర్యలు చేపట్టనున్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం నుంచి సర్వే చేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్యూమరేటర్లు సక్రమంగా సర్వే నిర్వహించేందుకు పది మందికి ఒక సూపర్‌వైజర్‌ను కూడా నియమిస్తున్నారు. ఈ సర్వే కోసం మండలానికి ఒక నోడల్ అధికారిని నియామకం చేస్తున్నారు. మొత్తంగా జిల్లాలో సుమారు 3వేల మందికిపైగా ఉద్యోగులను ఈ సర్వే కోసం ఉపయోగించనున్నారు. రెగ్యూలర్ పనులకు ఇబ్బందులు లేకుండా చూస్తూనే సర్వే నిర్వహించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈనెలాఖరులోపు పూర్తిచేసే విధంగా ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 6న చేపట్టి సర్వే పూర్తి చేసే విధంగా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

● సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సందీప్‌కుమార్

రాష్ట్రస్థాయిలో ఈనెల 6 నుంచి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇండ్ల జాబితాను పూర్తి చేసి ఎన్యూమరేటర్ బ్లాక్‌లను త్వరగా గుర్తించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తూనే డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని కోరారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములను చేయడంతో పాటు డాటా ఎంట్రీ కూడా ఏకకాలంలో చేయాలన్నారు. జిల్లాలో సర్వే సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ముఖ్య కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రతీ నివాసాన్ని లెక్కించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్యూమరేటర్లు, పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, నిజామాబాద్ ఆర్‌డివో రాజేంద్రకుమార్, డీఈవో దుర్గాప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగా సమగ్ర కులగణన

● రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కులగణన అన్ని వర్గాలకు మంచి చేయడానికేనని కులగణన జరిగితే ఎవరికి ఏ విధంగా న్యాయం చేయగలమో ప్రభుత్వానికి తెలుస్తోందని ఆఉద్దేశ్యంతోనే ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కులగణనపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కులగణన వల్ల కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితి తదితర విషయాలు తెలుస్తాయని, కులగణన చేస్తామని ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమం అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఉప కులాల వారిగా జాబితా ప్రభుత్వం వద్ద లేదని అందువల్లే సర్వే చేస్తున్నామని అన్నారు. బీజేపీ సామాజిక న్యాయం అని చెబుతున్నా ఇప్పటికి కులగణన చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు న్యాయం జరగాలన్న, ఉపాధి లభించాలన్నా ఆర్థికంగా ఎదగాలన్నా నిర్ణీత జాబితా ఉండాలని అందువల్లే కులగణన చేస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి అందరికి న్యాయం అందించి దేశానికి ఆదర్శంగా నిలబడాలనే ఉద్దేశ్యంతో ఈ సర్వే చేస్తుందని అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. గ్రామాలలో గ్రామ కార్యదర్శులు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు సర్వే చేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి అండగా ఉండి విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నియమించబడ్డ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ ఛైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్పగంగారెడ్డి, ఐడిసిఎంఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్, డిసిసిబి వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్, జావిద్ అక్రమ్, వేణుగోపాల్ యాదవ్, రామర్తి గోపి, శేఖర్‌గౌడ్, గడుగు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కులగణన నుంచి ఆశావర్కర్లకు మినహాయింపు ఇవ్వాలి



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):కులగణన నుంచి ఆశా వర్కర్లకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శనివారం డీఎం అండ్ హెచ్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో వారికి కులగణన నుంచి మినహాయింపు ఇస్తున్నా మని చెప్పగా సీఐటీయూ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఆశావర్కర్ల యూని యన్ జిల్లా అధ్యక్షురాలు నూర్జహాన్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. పల్స్ పోలియో, లెప్రసీ సర్వే, కంటి వెలుగు, టీబీ ట్రైనింగ్ పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వా లని కోరారు. ఆశావర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశావర్కర్లు మర ణిస్తే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ప్రతీనెలా 5వ తేదీనే వేతనాలు బ్యాం క్ ఖాతాల్లో జమ చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్‌లు 5లక్షలు ఇవ్వాలన్నారు. నవంబర్ 4న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుఖన్య బాలమణి, రేణుక, నర్సు, రాధా, లలితా, రేవతి, చందన, తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌పై సానిటరీ ఇన్‌స్పెక్టర్ దాడిలో ట్విస్ట్

● మున్సిపల్ కమిషనర్‌కు జవాన్‌పై జవాన్‌ల ఫిర్యాదు

సుభాష్‌నగర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): జోన్-5 కార్యాలయ సానిటరీ ఇన్‌స్పెక్టర్ జవాన్‌పై దాడిలో ట్విస్ట్ నెలకొంది. జవాన్‌పై దాడి చేయలేదంటూ మున్సిపల్ కమిషనర్‌కు మిగతా జవాన్‌లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో అసలు ఎవరు ఎవరిపై దాడి చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. సానిటరీ ఇన్‌స్పెక్టర్ దాడి చేయ లేదని జవాన్‌లందరూ జవాన్‌పై ఫిర్యాదు చేశారు. గత పదిహేను రోజుల క్రితం జవాన్‌లందరూ కలిసి సానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై తమను వేధిస్తున్నాడంటూ మూకుమ్మడిగా నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏమీ అనలేదని జవానే తప్పు చేశాడని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. నగర పాలక సంస్థ నూతన కమిషనర్ ఈ గొడవను ఎలా సర్దుమణిగిస్తారో వేచి చూడాలి.

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

నిజామాబాద్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు సీఎం బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చేందర్, సురేష్‌లు ధన్యవాదాలు తెలి పారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు చెక్కుల అందజేత

ధర్పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని దుబ్బాక, చల్లగర్గ, మైలారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉల్లాస్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ చదువుల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు చెక్కులను అందజేసింది. పాఠశాలల్లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున సంస్థ ప్రతినిధి మొచ్చె అశ్విన్, ఎంఈవో రమేష్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి అశ్విన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విద్యార్థులు శ్రద్ధగా విని కష్టపడి చదివి లక్ష్య సాధనకు కృషి చేయాలని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి, హెచ్‌ఎం సత్యం, వీడీసీ పాల్గొన్నారు.

16మందిపై కుక్క దాడి

వర్ని,నవంబరు2(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో శనివారం ఓ కుక్క స్వైర విహారం చేసింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 16 మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. దీపావళి పండుగ వేళ సంబరాలు చేసుకుందామనుకున్నా వారిని ఆసుపత్రి పాలు చేసింది. కుక్క దాడిలో తొంట కేశవ్, కత్తుల సాయిలు, గంగారాం, దత్తా గౌడ్, వీరారెడ్డి, బందారి గంగాధర్, గోపాల్, సాయవ్వ, గూని సాయిలు, సాయి, రాము, వైశాలితో పాటు మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులంత చికిత్స నిమిత్తం కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామంకు చికిత్స నిమిత్తం తరలి వెళ్లారు. ప్రభుత్వ యంత్రాంగం కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

డిచ్‌పల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల త్వరలో జరగనుండటంతో అర్హత గల ఓటర్లు తమ ఓటు ను తహసీల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ప్రభాకర్, ఆర్ఐ సంతోశ్ తెలిపారు.

నూతన చట్టాల గురించి పోలీసులకు అవగాహన



మాట్లాడుతున్న రహిమోద్దిన్

నిజామాబాద్ లీగల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయంతి నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మినర్సయ్య ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయస్థానం సముదాయంలో నూతన భారతీయ చట్టాల గురించి పోలీసులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి.రహిమోద్దిన్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మినర్సయ్యలు హాజరై మాట్లాడుతూ భారతీయ న్యాయసన్‌హిత్-2023, భారతీయ నాగరిక్ సురక్షా సన్‌హిత్-2023, భారతీయ సాక్ష అధినియం-2023లపై అవగాహన కల్పించారు. నేర పరిశోధనలో పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నూతన చట్టాలను అవలంభించి నేరస్థులకు శిక్ష పడేటట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వారి యొక్క పరిధిలోని పోలీసులకు సలహాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మినర్సయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీసు రాజేశ్వర్, బంటు వసంత్, రాజారెడ్డి, నిజామాబాద్ డివిజన్ పోలీసు అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, కోర్టు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

● నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్‌రావు మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్షాధినీయంపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డైరెక్టర్ ప్రాసిక్యూషన్ వై.జయంతి, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ లక్ష్మి నర్సయ్య ఆదేశాల మేరకు బోధన్ కోర్టు ప్రాంగణంలో శిక్షణ తరగతులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య, బోధన్ సీఐ వెంకట నారాయణ, రుద్రూర్ ఎస్ఐ సాయన్న, రెంజల్ ఎస్ఐ సాయన్న, కోటగిరి ఎస్ఐ సందీప్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

ధర్మారం పాఠశాలను సందర్శించిన డీఈవో



ధర్మారంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో దుర్గా ప్రసాద్

డిచ్‌పల్లి, నవంబరు2(ఆంధ్రజ్యోతి) ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ ఆకస్మికంగా శనివారం సందర్శించారు. మధ్యాహ్న భోజన వివరాలను డీఈవో పరిశీలించారు.10వ తరగతి ప్రత్యేక తరగతుల గురించి డీఈవో వాకబు చేశారు. విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకోని ఫైనల్ పరీక్షలకు సంబంధించిన అడి గారు.ప్రాథమిక పాఠశాల సందర్శించారు.ఆయన వెంటహెచ్‌ఎం సూర్యకుమారి, సంధ్యనాయక్, పాల్గొన్నారు.

కొండాపూర్‌లో వాలీబాల్ క్రీడా పోటీలు



వాలీబాల్ క్రీడల పోటీలో తలపడుతున్న ఇరు జట్లు

సిరికొండ నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న వాలీబాల్ క్రీడల పోటీలు శనివారం కొండాపూర్ గ్రామంలో ప్రారంభ మయ్యాయి. ఈ క్రీడల పోటీలకు జిల్లా నలు మూలల నుంచి సుమారు 30జట్లు హాజరయ్యాయని నిర్వహకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరడి శ్రీధర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జీవన్‌నాయక్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లాల్‌సింగ్,పీఏసీఎస్ డైరెక్టర్ బూక్య చందర్,మాజీ సర్పంచ్ లక్ష్మన్,గౌసొద్దిన్,కాంగ్రెస్ నాయకులు మహేందర్, ఆకుల జగన్,బూక్య సంతోష్,కెతావత్ రాంసింగ్, భుచ్చన్ననల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం జరిగే క్రీడల బహుమతి ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హాజరవుతారని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జీవన్‌నాయక్ తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపిక



హాకీ క్రీడలకు ఎంపికైన పల్లికొండ పాఠశాల విద్యార్థులు

భీమ్‌గల్‌రూరల్, నవంబరు2(ఆంధ్రజ్యోతి):మండలంలోని పల్లికొండ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గౌత మి, రానా, తనుజ రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిన్నయ్య తెలిపారు. ఈనెల 1నుంచి నిజామాబాద్‌లో జరిగే హాకీ అండర్ -17 విభాగంలో బాలబాలి కల ఉత్తమప్రతిభ కనబర్చడంతో వీరిని ఈనెల 5, 6, 7తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు.

రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల పోటీకు తూంపల్లి విద్యార్థులు

సిరికొండ నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 5,6,7 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల పోటీలకు సిరికొండ మండలం తూం పల్లి హైస్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ నగేష్ తెలిపారు. శనివారం నాడు స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లాల అండర్ 17 జిల్లా స్థాయి హాకీ క్రీడల పోటీలలో తూం పల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో జరిగే క్రీడల పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు తూంపల్లి హైస్కూల్ విద్యార్థులు వర్షిత్, అర్షాజ్,శివవాంత్, సిద్దు,భాను ప్రకాష్‌లు ప్రాతినిధ్యం వహిస్తారని నగేష్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు ఎం పిక కావడం పట్ల ప్రధానోపాధ్యా యులు, ఎంఈవో రాములు.ఉపాధ్యాయ బృం దం అభినందించారు. మా విద్యార్థుల రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలలో క్రీడనైపుణ్యాన్ని ప్రదర్శించి మరెంత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గంగామణి ఆకాంక్షించారు.

అండర్-19 క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీకి బాలికల కళాశాల విద్యార్థిని ఎంపిక

నిజామాబాద్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.హేమలత అండర్-19 క్రికెట్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని శనివారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం గొప్ప విషయమని కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అన్నారు. భవిష్యత్తులో జాతీయ జట్టుకు ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

డిచ్‌పల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి ఉన్నత పాఠశాల రామ్‌చరణ్, సౌమ్య, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 హకీ క్రీడల్లో ప్రాధినిత్యం వహిస్తున్నరని, ప్రధానోపాధ్యాయుడు సీతయ్య తెలిపారు. ఈ నెల 5,6,7 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి హకీ క్రీడల్లో రామ్ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. వారిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసు నిబంధనలు తప్పక పాటించాలి

● ఇన్‌చార్జ్ సీపీ.సింధూశర్మ



మాట్లాడుతున్న ఇన్‌చార్జీ సీపీ

ఖిల్లా, నవంబరు2(ఆంధ్రజ్యోతి): పోలీసు వారి నిబంధనలను ప్రజలు తప్పకుండా పాటించాలని ఇన్‌చార్జీ పోలీసు కమిషనర్ సింధూశర్మ తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదన్నారు. జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటవంటి విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ అనుమతులు తప్పకుండా పొందాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ శబ్దంతో డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు.రాత్రి సమయంలో 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు డీజేల సౌండ్ సిస్టం పూర్తిగా విషేదించడం జరిగిందన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదని సూచించారు. ధ్వని శబ్దం ఉత్ప త్తి చేసే డీజేలు సౌండ్ సిస్టంలు కమీషనరేట్ పరిధిలో నిషేదించడం జరిగిందన్నారు.ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్‌స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగాఅనుమతులు తీసుకోవాలన్నారు. 500ల మందితో కూడిన సమా వేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత ఏసీపి స్థాయి అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72గంటల ముందుగా పోలీసు కమిషనర్ అనుమతి తీసుకోవాలని సూచించారు. డ్రోన్ల వాడకం వల్ల ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుదని, డ్రోన్ల ఉపయోగం వల్ల జన జీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎవరైనా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు ఏవియేషన్ అధికారుల నుంచి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.విదేశాలకు పంపుతామని చెప్పె అనధికార గల్ఫ్ ఏజెంట్లు వ్యాపారాలు నిర్వహిస్తూ మోసాలకు గురి చేస్తున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు. అసభ్యకరమైన వికృత అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయన్నారు.ఈనెల 1వ తేది నుంచి 15వ తేది వరకు అమలులో ఉంటాయని ప్రజలు తెలుసుకోవాలని సూచించారు.